క్లుప్తంగా

పలువురికి 'మానవత' ఆర్థిక సాయం

నల్లజర్ల: అనారోగ్యంతో మంచాన పడిన మండలంలోని అచ్చన్నపాలేనికి చెందిన ఉండ్రాజవరపు సంసేను అనే వ్యక్తికి మానవత స్వచ్ఛంద సంస్థ మండల శాఖ సోమవారం రూ.5,000 ఆర్థిక సాయం అందజేసింది. అదే గ్రామానికి చెందిన పాతూరి ఆదినారాయణకు రూ.1000, పాతూరి సత్యనారాయణకు రూ.1,000, పాతూరి రమేష్, జాలపర్తి నారాయణలకు రూ.1000 (మొత్తం రూ.8 వేలు) అందజేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ మండల శాఖ అధ్యక్షుడు ఐడీపీ అప్పారావు, గుత్తికొండ వరప్రసాద్, ఉప్పాడ కామేశ్వరరావు, దొండపాటి దుర్గారావు పాల్గొన్నారు.

31న మండల పరిషత్ సమావేశం

నిడదవోలు రూరల్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు సమిశ్రగూడెంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ పి.శామ్యూల్ తెలిపారు. ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పాటు సచివాలయ సిబ్బంది విధిగా హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో ఎస్సైలకు సత్కారం

తాళ్లపూడి: తాళ్లపూడి నుంచి బదిలీ అయిన ఎస్సై కె వెంకటరమణకు వీడ్కోలు, ఆయన స్థానంలో కొత్తగా నియమితులైన ఎస్సై శ్యామ్ సుందర్‌కు స్వాగతం పలుకుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇద్దరు ఎస్సైలను మండల నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గూడా విజయరాజు, కుంటముక్కల కేశవనారాయణ, యాళ్ల బాబురావు, గండి రాంబాబు, సిర్రా గంగారావు, పప్పొప్పుల నాని పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఖండవల్లికి పెద్దపీట

- గడప గడపకూ నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



ఖండవల్లిలో మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

పెరవలి: మండలంలోని ఖండవల్లి పంచాయతీ పరిధిలో గత ఐదేళ్లలో రూ.రూ.90 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. ఖండవల్లి పంచాయతీ పరిధిలోని బొక్కావారిపాలెం, గవర్లపాలెం గ్రామాల్లో సోమవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికీ పర్యటించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బొక్కావారిపాలెంలో డ్రెయిన్లు, గవర్లపాలెంలో రోడ్డు వేయాలని ఆయా ప్రాంతాల వారు కోరారు. త్వరలోనే ఆ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ పంచాయతీ పరిధిలోని 160 ఇళ్లను ఎమ్మెల్యే సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు బొకే వెంకటేశ్వర్లు, పల్లేటి రవి, సొసైటీ అధ్యక్షుడు కుసుమే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పనితీరు మెరుగుపరచుకోండి



హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

- అధికారులకు రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత సూచన
- గోపాలపురంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష

గోపాలపురం: అధికారులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆమె సమీక్ష జరిపారు. మండలంలోని వివిధ సమస్యల గురించి ఈ సందర్భంగా ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గుడ్డిగూడెం నుంచి దొండపూడి వెళ్లే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే మండలంలోని జగనన్న కాలనీలకు తాగునీరు, వీధి లైట్లు, రోడ్లు, డ్రైన్ల వంటి మౌలిక వసతులు చేపట్టాలని పలువురు ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. జగనన్న కాలనీ కోసం గోపాలపురంలో సేకరించిన స్థలం నిర్మాణాలకు అనువుగా లేనందున, మరోచోట స్థలం సేకరించాల్సిన అవసరం ఉందని నాయకులు మంత్రి దృష్టిని కోరారు. అలాగే గోపవరంలో లబ్ధిదారులకు స్థలాల కేటాయింపులో జరిగిన అవకతవకలను సరి చేయాలని పలువురు గ్రామస్తులు కోరారు. తమకు పోడు భూములపై ఇచ్చిన పట్టాలను ఆన్‌లైన్ చేయాలని కోరినా అధికారులు పట్టించుకోలేదని లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు.

సమస్యల పరిష్కారానికే సమీక్ష

మండలంలోని సమస్యలపై స్పందించడానికే అధికారులతో తానీ సమావేశం నిర్వహించినట్టు మంత్రి తానేటి వనతి పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలను పెద్దవిగా చూపకుండా తక్షణ చర్యలు తీసుకొని పరిష్కర దిశగా పని చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. సమావేశంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, శాప్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, సర్పంచ్ పైడి శిరీష, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- డ్వాక్రా మహిళలకు రూ.12.02 కోట్ల నమూనా చెక్ అందజేత
- నిడదవోలు మండల ఆసరా సంబరాలు



డ్వాక్రా రుణ మాఫీ నమూనా చెక్కును మహిళలకు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు: సంక్షేమ పథకాల మంజూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. నిడదవోలు మండల స్థాయి నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలను సోమవారం స్థానిక సెయింట్ ఆంబ్రోస్ హైస్కూల్ మైదానంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మండలంలోని 14,217 మంది డ్వాక్రా మహిళలకు రూ.12.02 కోట్ల విలువైన నమూనా చెక్‌ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అభిమానంతో మహిళలు సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. తొలుత దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న అంటే ఓ నమ్మకం అన్నారు. ఇచ్చిన హామీ మేరకు నాలుగో విడతగా మహిళలకు రుణమాఫీ సొమ్ము జమ చేశారన్నారు. చంద్రబాబునాయుడు గతంలో పంట రుణాలు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని రైతులు, మహిళలను మోసగించా రని శ్రీనివాస్‌నాయుడు గుర్తు చేశారు. ప్రతి నిరుపేద మహిళా ఉన్నత స్థితిలో ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. సమావేశానికి నిడదవోలు మండలంలోని దాదాపు 3,500 మంది డ్వాక్రా సంఘ సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు వరుణ్ సాయి, ఎంపీపీ తిరుమళ్ళ భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత, వైస్ ఎంపీపీ కానబోయిన ప్రభావతి, మండల సమైక్య కార్యదర్శి పి.ప్రభావతి, కోశాధికారి శనగన మునీశ్వరి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నమ్మకాన్ని నిలబెడదాం



వేగేశ్వరపురంలో తలారి వెంకటరావుకు స్వాగతం..



ఎస్. ముప్పవరం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

- వైఎస్సార్ సీపీ 'కొవ్వూరు' ఇన్‌చార్జి తలారి వెంకట్రావు
- పార్టీ శ్రేణులతో తాళ్లపూడి, చాగల్లు మండలాల్లో పరిచయ భేటీలు

తాళ్లపూడి: వచ్చే ఎన్నికల్లో గంప గుత్తగా అందరం ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, మనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న నమ్మకాన్ని నిలబెడదామని వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకటరావు పిలుపు ఇచ్చారు. పార్టీ నాయకులతో ఆయన పరిచయ భేటీలు జోరుగా కొనసాగుతున్నాయి. మండలంలో సోమవారం తలారి వెంకట్రావు వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు, పెద్దేవంలో సీనియర్ నాయకుడు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నాయకులతో పరిచయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి మాట్లాడుతూ కొవ్వూరు గడ్డ వైఎస్సార్ సీపీ అడ్డా అని మరోసారి నిరూపించాలన్నారు. సమావేశాల్లో పార్టీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, సర్పంచులు కొమ్మిరెడ్డి పరశు రామారావు, తిగిరిపల్లి వెంకటరావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లభశెట్టి శ్రీనివాస్, బండి అబ్బులు, నాయకులు నామా శ్రీనివాస్, తోట రామకృష్ణ, ముదునూరు నాగరాజు, పోశిన శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు మండలంలోని మూడు గ్రామాల్లో..

చాగల్లు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సోమవారం మండలంలోని ఎస్.ముప్పవరం, నందిగంపాడు, గౌరిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ మూడు గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులతో పరిచయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తనను పరిచయం చేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపునకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ, జెడ్పీటీసీ సభ్యురాలు గారపాటి విజయదుర్గ, పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచులు ముప్పిడి మహాలక్ష్ముడు, కుదప రాంబాబు, సొసైటీ అధ్యక్షులు గూడపాటి శివ, ఉప్పులూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- అర్బన్ హెల్త్ సెంటర్ నూతన భవనం ప్రారంభం



అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు. చిత్రంలో మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ

నిడదవోలు: పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థాగతంగా పలు చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ కాలనీలో రూ.91.16 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. నిడదవోలు పట్టణంలో ఇది రెండో అర్బన్ హెల్త్ సెంటర్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా రోగులకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతాయన్నారు. అధునాతన వైద్య పరికరాల సాయంతో తక్కువ వ్యవధిలో రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేసి 62 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. ఇప్పటి వరకూ అద్దె భవనంలో నడుస్తున్న ఈ హెల్త్ సెంటర్ ద్వారా వైఎస్సార్ కాలనీ, జగనన్న కాలనీ, తీరుగూడెం, లింగంపల్లి, నెహ్రూనగర్ ప్రాంతాలకు చెందిన 21,618 మంది వైద్య సేవలు పొందుతున్నారు. ఇప్పటి వరరకూ అద్దె భవనంలో కొనసాగిన సెంటర్‌కు అధునాతన వసతులతో కూడిన విశాలమైన భవనాన్ని నిర్మించాం. ప్రజలంతా ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్ పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, వైద్యాధికారి ఈ.తేజశ్రీ, కౌన్సిలర్లు ఎస్కే వజీరుద్దీన్, కొత్తపల్లి సుప్రియ, పువ్వల రతీదేవి, ఎండీ షకీరాబేగం, అహ్మదున్నీసా బేగం, గుర్రం శాంతిశ్రీ, ఆరుగొల్లు వెంకటేశ్వరరావు, గోపిరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ డీఈఈ మాధవి, ఏఈ హేమంత్‌కుమార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ కార్యవర్గం ప్రమాణం

నిడదవోలు: వాసవీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం రాత్రి స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగింది. ముఖ్య అతిథిగా వాసవి ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దర్శి శ్రీనివాసగుప్తా హాజరయ్యారు. క్లబ్ నిడదవోలు శాఖ అధ్యక్షుడిగా బచ్చు లక్ష్మణరావు, కార్యదర్శిగా ఉప్పల సతీష్ , కోశాధికారిగా కేదారిశెట్టి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులతో వాసవీ డిస్ట్రిక్ట్ గవర్నర్ వలివేటి ప్రసాద్ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో మడిపల్లి భాస్కరం, మానేపల్లి నాగేశ్వరరావు, మానేపల్లి వెంకటరమణ, చిలకల మల్లికార్జునరావు, కందగట్ల అయ్యప్పగుప్తా పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడికి రిమాండ్

ఉండ్రాజవరం: బంగారు ఆభరణాల చోరీ కేసులో అరెస్టు చేసిన పాలకొల్లుకు చెందిన ఈతకోట రాజ్ కుమార్‌ను తణుకు కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు స్థానిక ఎస్సై వి.అప్పలరాజు సోమవారం తెలిపారు. నిందితుడు మండలంలో పాలంగి పంచాయతీ వద్ద గల ఒక ఇంటి తాళాన్ని గతేడాది జూలైలో పగల గొట్టి ఆభరణాల చోరీకి పాల్పడ్డాడని ఎస్ఐ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి ఆతడు చోరీ చేసిన బంగారు హారం, నల్లపూసల గొలుసు, బంగారం గాజు, రెండు చిన్నపిల్లల ఉంగరాలు రికవరీ చేసినట్టు వివరించారు.

హృదయాలయం సేవలు అభినందనీయం

నిడదవోలు: స్థానిక హృదయాలయం అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.రామకృష్ణ అన్నారు. సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల (హృదయాలయం)ను ఆయన సోమవారం సందర్శించారు. పండ్లు పంపిణీ చేశారు.

పాస్ పోర్టు పోయినది

తూ.గో.జిల్లా కొవ్వూరు మండలం పసివేదల గ్రామానికి చెందిన గుర్రం ఉదయ్ కిరణ్ సన్నాఫ్ శ్రీమన్నారాయణ అను నాకు చెందిన పాస్‌పోర్ట్ (L9661646) బైక్ పై జిరాక్స్ కొరకు కొవ్వూరు వెళ్తుండగా 22.01.2024న పోయినది కావున దొరికిన వారు అందజేప్రార్థన. ఇట్లు: గుర్రం ఉదయ్ కిరణ్, పసివేదల, కొవ్వూరు మండలం.

మార్చి 9న జాతీయ మెగా లోక్ అదాలత్

కొవ్వూరు: మార్చి తొమ్మిదో తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక జిల్లా అదనపు కోర్టులో విలేకరులతో మాట్లాడారు.రాజీ పడదగిన అన్నీ రకాల కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.

సాక్షి
WALK IN INTERVIEW
ON 30.01.2024 AT 10.00 AM
సాక్షి దినపత్రిక నందు
ఏలూరు, దెందులూరు,భీమవరం,ఆచంట,కొవ్వూరు
మరియు తాడేపల్లిగూడెం ప్రాంతాలలో ప్రకటనలు సేకరించుటకు
ఆఫీసర్స్ / రిప్రజంటేటివ్స్ కావలెను
విద్యార్హత : డిగ్రీ,వయస్సు :19-35 సం॥లు
అనుభవం : ప్రకటనల సేకరణలో లేదా ఏదైనా సేల్స్ / మార్కెటింగ్‌లో అనుభవం వుండాలి.
జీతం : ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా,విద్యార్హత సర్టిఫికేట్స్, జిరాక్స్ కాపీలు మరియు 2 లేటెస్ట్ పాస్‌పోర్ట్ ఫొటోలతో సహా
ది.30.01.2024 (మంగళవారం) ఉదయం 10.00 గంటల నుండి ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు.
SAKSHI MEDIA GROUP
www.sakshi.com
Sakshi Telugu Daily, Advertisement Dept. Jagati Publications Limited,Survey No.108/4, Prathipadu Village, Pentapadu Mandal, West Godavari, Pin: 534 146

రెండు కుటుంబాలకు తలారి పరామర్శ

తాళ్లపూడి: మండలంలోని తాడిపూడికి చెందిన పిట్టా రామన్న, పెద్దేవానికి చెందిన నామన సుబ్బలక్ష్మి ఇటీవల మృతి చెందారు. వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకటరావు స్థానిక నాయకులతో కలిసి సోమవారం వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, నాయకులు తోట రామకృష్ణ, శ్రీకృష్ణదేవరాయలు తదితరులు వెంట ఉన్నారు.

టాలెంట్‌ను గుర్తించేందుకే 'ఆడుదాం ఆంధ్రా'

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ 'కొవ్వూరు' ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు
- నియోజకవర్గ స్థాయి విజేతలకు బహుమతుల ప్రదానం



ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న తలారి వెంకట్రావు

కొవ్వూరు: యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. నియోజకర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో విజేతలకు వెంకట్రావు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరిగింది. సోమవారం సాయంత్రం స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులను చదువుతో పాటు ఆటల్లోనూ ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రభుత్వం సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నారు. మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి క్రీడా సామగ్రిని అందిస్తోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, శ్రీరామా సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభిరామారావు తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, కె.కె.ఎస్ కాంప్లెక్స్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-230938/ 233227

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింది యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన దిగువ తెలిపిన ఆస్తులను అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది. ... "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే" "ఉన్నది ఉన్నట్లుగానే స్థితిలో" "ఎటువంటి సహాయంలేని" పద్ధతిలో విక్రయించబడుచున్నది. ... 14.02.2024 తేదీన వెబ్‌సైట్ M/s.MSTC, Portal for E-Auction www.mstcecommerce.com ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

పెంటపాడు బ్రాంచ్, ఫోన్ నెం.: 96533 04541

1. ఋణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ వాసపల్లి శ్రీనివాస రవి, కేరాఫ్ సాయి వాసపల్లి రెసిడెన్సీ, సూర్యోదయ నగర్, పింపలవాడి, షిర్డీ, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర-423109. 2) శ్రీమతి వాసపల్లి పుష్పలత, భర్త : శ్రీ వాసపల్లి శ్రీనివాస రవి, కేరాఫ్ సాయి వాసపల్లి రెసిడెన్సీ, సూర్యోదయ నగర్, పింపలవాడి, షిర్డీ, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర-423109.
బకాయి మొత్తం : రూ.15,53,087.99 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, పెంటపాడు సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ పరిధిలోని సర్వే నెం.325 లో నమోదు డి.నెం.2-113 వద్ద 721 చ.గ.లు విస్తీర్ణం గల ... శ్రీనివాస రవి గారి పేరున గల యావదాస్తి.
హద్దులు : ఐటమ్ నెం.1 : ఆర్.యస్.నెం.325 లోని 721 చ.గ.లలో 662 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : ...
ఐటమ్ నెం.2 : ఆర్.యస్.నెం.325 లోని 721 చ.గ.లలో 35 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : ...
ఐటమ్ నెం.3 : ఆర్.యస్.నెం.325 లోని 721 చ.గ.లలో 24 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : ...
రిజర్వు ధర : రూ.54,20,000/- ధరావత్తు (10%) : రూ.5,42,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.045411980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెంటపాడు బ్రాంచ్. IFSC Code UBIN0804541

ఏలూరు మెయిన్ బ్రాంచ్, ఫోన్ నెం.: 93245 01231

2. ఋణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ గ్రంధి సుదర్శనరావు, ... ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001. ...
బకాయి మొత్తం : మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ : రూ.3,95,148.58 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు & మెస్సర్స్ శ్రీ మణికంఠ జనరల్ స్టోర్స్ : రూ.5,91,580.89 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ... డోర్ నెం.7బి-4-1/2 లోని 92.00 చ.గ.లు ... డాక్యుమెంట్ నెం.4383/1997, తేది 19-07-1997 ...
రిజర్వు ధర : రూ.21,15,000/- ధరావత్తు (10%) : రూ.2,11,500/- బిడ్ పెంపుదల : రూ.20,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.012311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు మెయిన్ బ్రాంచ్,. IFSC Code UBIN0801232

ఐ.పంగిడి బ్రాంచ్, ఫోన్ నెం.: 93721 35450

3. ఋణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : మెస్సర్స్ శ్రీ విజయదుర్గా రైస్ మిల్, ప్రొ. : శ్రీమతి కలకంటి ప్రమీల, ... పశ్చిమ గోదావరి జిల్లా-534301. ...
బకాయి మొత్తం : రూ.48,01,502.29 పై. + చెల్లింపు తేది వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, చాగల్లు మండలం, బ్రాహ్మణగూడెం గ్రామం, ఆర్.యస్.నెం.22/5, డి.నెం. 1-34/2. 500 చ.గ.లు విస్తీర్ణం గల భూమి శ్రీమతి కలకంటి ప్రమీల గారికి చెందినది.
ఐటమ్ నెం.1 పైన తెలిపిన 500.00 చ.గ.లలోని 300.00 చ.గ.లు విస్తీర్ణంకు హద్దులు : ...
ఐటమ్ నెం.2 పైన తెలిపిన 500.00 చ.గ.లలోని 200.00 చ.గ.లు విస్తీర్ణంకు హద్దులు : ...
రిజర్వు ధర : రూ.21,60,000/- ధరావత్తు (10%) : రూ.2,16,000/- బిడ్ పెంపుదల : రూ.20.000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.354501980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐ.పంగిడి బ్రాంచ్. IFSC Code UBIN0535451

నల్లజర్ల బ్రాంచ్, ఫోన్ నెం. : 89284 93768

4. ఋణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1. మెస్సర్స్ శివ బాలా ట్రేడర్స్, ప్రొప్రైటర్ : అమ్మిత జగదీష్ బాబు, మెయిన్ రోడ్, నల్లజర్ల గ్రామం, నల్లజర్ల మండలం, ప.గో.జిల్లా-534112. 2. శ్రీ అమ్మిత జగదీష్‌బాబు, ... 3. శ్రీ అమ్మిత సీతారామారావు, ... 4. శ్రీమతి అమ్మిత సీతామహాలక్ష్మి, భర్త : అమ్మిత సీతారామారావు, డోర్ నెం.2-64, ... ప.గో.జిల్లా-534112.
బకాయి మొత్తం : రూ.13,26,130.93 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తుల వివరములు: ఆస్తి నెం.1 : ...
రిజర్వు ధర : రూ.6.75,000/- ధరావత్తు (10%) : రూ.67,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఆస్తి నెం 2 : ...
రిజర్వు ధర : రూ.7,75,000/- ధరావత్తు (10%) : రూ.77,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.235111980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లజర్ల బ్రాంచ్. IFSC Code UBIN0823511

ఇ-వేలం తేది & సమయం : 14.02.2024 తేదీన మధ్యాహ్నం 12.00 గం. నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు
వేలం ముగిసే ముందు చివరి 10 ని. ల వ్యవధిలో వేలం వేయబడితే ఇ-వేలం యొక్క ముగింపు సమయం ప్రతి 10 ని.లకు పొడిగించబడుతుంది.
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: తేది.13-02-2024
బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై బాకీల్లో గల వివరములు : తెలిసినంత వరకు ఏమిలేవు
ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు ... https://ibapi.in ... www.unionbankofindia.co.in ... ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com
ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడును ...
తేది : 29-01-2024, ప్రదేశం : ఏలూరు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా